ప్రజాశక్తి

మంగళవారం 11 నవంబరు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

అపార నష్టం...ఆదుకోండి...

● కేంద్ర బృందం ఎదుట రైతు, కౌలు రైతుల ఆవేదన ● కృష్ణాజిల్లాలో మొంథా తుపాను నష్టాలను పరిశీలించిన బృందం

● ఆదుకోవాలని రైతు, కౌలు రైతు సంఘాల వినతి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, కంకిపాడు, ఉంగుటూరు (గన్నవరం) :

"తుపానుకు నేల వాలిన వరి కంకుల గింజలు మొలకెత్తుతున్నాయి, నిలువు మీద ఉన్న వరిపైరు కంకుల్లో గింజలు పాలుపోసుకోలేదు" అని రైతులు, కౌలు రైతులు కేంద్ర బందం ఎదుట వాపోయారు. "నేను 30 ఎకరాలను కౌలుకు తీసుకుని సాగు చేశా, 80 శాతానికిపైగా పంట నష్టం వాటిల్లింది" అని కౌలు రైతు తూముల శ్రీనివాసరావు కేంద్ర బృందం వద్ద తన గోడు వెళ్లబోసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కోతకు ఎక్కువ ఖర్చవుతుందని, పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా రావని వాపోయారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కె.పొన్ను సామి నేతత్వంలోని కేంద్ర బృందం సోమవారం కృష్ణాజిల్లాలో పర్యటించి మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించింది. కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో కంకిపాడు – ఉప్పులూరు ప్రధాన రహదారి పక్కన కౌలు రైతులు పిడిగిడి భరత్ బాబు, తూముల శ్రీనివాసరావు సాగుచేసి నేలవాలిన ఎంటియు 1318 వరి రకం పంటను పరిశీలించింది. జరిగిన పంట నష్టాన్ని కేంద్ర బందానికి

(మిగతా 2లో)

కంకిపాడు మండలం పునాదిపాడులో దెబ్బతిన్న వరిని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

నష్టపరిహారం చెల్లించాలి : రైతు, కౌలు రైతు సంఘాల వినతి

ప్రకతి వైపరీత్యాల్లో నష్టపోతున్న రైతులకు ఇచ్చే నష్టపరిహారాన్ని భూపేంద్ర సింగ్ హుడా కమిషన్ సూచనలకు అనుగుణంగా పెంచి ఇవ్వాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేవారు. పునాదిపాడులో కేంద్ర బందాన్ని కౌలు రైతు

(మిగతా 2లో)

కేంద్ర బృందానికి వినతిపత్రం ఇస్తున్న లక్ష్మణస్వామి

విజయవాడ రైల్వేస్టేషన్లో జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే పోలీసులు

ఢిల్లీ పేలుడు నేపథ్యంలో

రైల్వేస్టేషన్లో విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఢిల్లీలో పేలుడు జరిగిన నేపథ్యంలో సోమవారం రాత్రి విజయవాడ రైల్వేస్టేషన్లో విస్తతస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. రైల్వే ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులు జాగిలాలతో రైల్వేస్టేషన్ కార్ పార్కింగ్ ప్రదేశాలతోపాటు బుకింగ్ హౌస్, పార్సిల్ ఆఫీస్, ప్లాట్‌ఫారాలపై సోదాలు నిర్వహించారు. అనుమానాస్పద వస్తువులతోపాటు ప్రయాణికులను క్షుణ్ణంగా పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైల్వే స్టేషన్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా కట్టుదిట్టమైన భద్రత కొనసాగిస్తున్నట్లు రైల్వే పోలీసులు ఈ సందర్భంగా వెల్లడించారు. రైల్ ప్రయాణంలో అనుమానాస్పద వస్తువులను, వ్యక్తులను గమనిస్తే తక్షణమే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

భూసేకరణ వైపు అడుగులు

రాజధాని విస్తరణలో భాగంగా మలివిడత భూ సమీకరణపై ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోంది. భూ సమీకరణకు గతంలోనే విధివిధానాలు ప్రకటించినా ఇంత వరకు గుంటూరు, పల్నాడు జిల్లాల అధికారులు నోటిఫికేషన్ జారీ చేయలేదు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని పక్కనబెట్టి అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ఎంపిక చేసిన గ్రామాల్లో సేకరణ ద్వారానే భూమిని తీసుకునేందుకు దశల వారీగా నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

● పెండింగ్లో రెండో విడత భూ సమీకరణ
● అవుటర్ రింగ్ రోడ్డుకు 1,173 ఎకరాలకు నోటిఫికేషన్
● అమరావతి, పెదకూరపాడు 9 గ్రామాలు ఎంపిక
● తదుపరి ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో....

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

తొలుత అమరావతి అవుటర్ రింగ్ రోడ్డుకు కూడా భూమిని సమీకరణ ద్వారానే తీసుకుంటారని రైతులు భావించారు. అందులో భాగంగానే రెండో విడత సమీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ అంశంపై వివిధ తరగతుల ప్రజల్లో వ్యతిరేకత రావడం, రాజధాని రైతులు కూడా అసంతృప్తి వ్యక్తం చేయడంతో దశల వారీగా ప్రాజెక్టుల ప్రాతిపదికన సేకరణ ద్వారా అవసరమైన భూములను తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో భాగంగా తొలివిడత 9 గ్రామాల్లో మొత్తం 1,173 ఎకరాల భూమిని సేకరించేందుకు వీలుగా ఇటీవల గెజిట్ నోటిఫికేషన్‌జారీ చేశారు. ఈ మేరకు జాతీయ రహదారుల అథారిటీ భూమిని సేకరిచేందుకు సన్నాహాలు ప్రారంభించింది. భూసేకరణకు సంబంధించి రెవెన్యూ అధికారుల బృందాలను ఏర్పాటు చేశారు. భూమి సేకరణ విషయంలో రైతులకు పరిహారం, ఇతర సదుపాయాలు కల్పించడానికి భూసేకరణ చట్టం 2013 ప్రకారం చెల్లింపులు చేయనున్నారు. అమరావతి, పెదకూరపాడు మండలాల్లోని లింగాపురం, ధరణికోట, ముస్సాపురం, పాటిబండ్ల, జలాల్ పురం, కంభంపాడు, తాళ్లూరు, లింగంగుంట్ల, బలుసుపాడు తదితర గ్రామాల్లో ప్రస్తుతానికి భూసేకరణ జరుగుతోంది. తర్వాత కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో భూసేకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ నెల చివరికి ఐదు జిల్లాల్లో గెజిట్ నోటిఫికేషన్‌లు జారీ

(మిగతా 2లో)

నున్న పిఎసిఎస్ ఓ రోల్ మోడల్

● కెడిసిసిబి ఛైర్మన్ నెట్టెం రఘురామ్ ● కళ్యాణ మండపానికి శంకుస్థాపన
● సభ్యులకు రూ.39.46 లక్షల డివిడెండ్ పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) కష్ణా జిల్లాలో ఒక మోడల్ సొసైటీగా నిలుస్తుందని, రూ.79 కోట్ల వార్షిక వ్యాపార టర్నోవర్‌ను సాధించి రూ.2.14 కోట్ల లాభాన్ని ఆర్జించిందని కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కెడిసిసిబి) ఛైర్మన్ నెట్టెం రఘురామ్ అన్నారు. రూ.40 కోట్లు డిపాజిట్ చేసి రూ.39 కోట్ల రుణాలు పొందినందుకు ఆయన సభ్యులను అభినందించారు. సోమవారం సొసైటీ మల్టీపర్పస్ గోడౌన్‌లో నున్న పిఎసిఎస్‌లోని 1,359 మంది సభ్యులకు 2023–24, 2024–25 ఆర్థిక సంవత్సరాలకు డివిడెండ్‌గా రూ.39.46 లక్షలను నెట్టెం రఘురామ్‌తోపాటు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు పంపిణీ చేశారు. అలాగే రూ.1.10 కోట్ల అంచనా వ్యయంతో మొదటి అంతస్తులో కల్యాణ మండపం, రెండో అంతస్తులో డైనింగ్ హాల్‌కు కూడా వారు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఎ యార్లగడ్డ మాట్లాడుతూ కేసరపల్లి పిఎసిఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. మూడు బంగారు రుణ శాఖలను ఏర్పాటు చేయాలని, పిఎసిఎస్‌లకు సొంత భవనాలను నిర్మించాలని, కెడిసిసి బ్యాంక్ శాశ్వత కార్యాలయం కోసం విజయవాడలో భూమిని కొనుగోలు చేయాలని కూడా ప్రతిపాదించారు. విజయవాడ–నూజివీడు రోడ్డును పవర్ గ్రిడ్ నుండి నున్న సెంటర్ వరకు సెంట్రల్ డివైడర్‌తో రూ.7 కోట్ల అంచనా వ్యయంతో విస్తరించడానికి, నున్న – అంబాపురం రోడ్డును ప్రజల సహకారంతో విస్తరించడానికి కషి చేస్తానని చెప్పారు. భూముల బాలశేఖర్ రెడ్డి తన తండ్రి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ భూముల వెంకట రెడ్డి జ్ఞాపకార్థం కల్యాణ మండపానికి రూ.2,00,016 విరాళాన్ని ప్రకటించారు. నున్న పిఎసిఎస్ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. కెడిసిసిబి సిఇఒ ఎ శ్యామ్ మనోహర్, గన్నవరం ఎఎంసి ఛైర్మన్ జి నరసింహారావు, డైరెక్టర్లు పామర్తి శ్రీనివాసరావు, గంప శ్రీనివాసరావు, కెడిసిసిబి సత్యనారాయణపురం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పివి శ్రీనివాసరావు, పిఎసిఎస్ సిఇఒ తాడంకి రమేష్, సూపర్‌వైజర్ వి సాయికుమార్ పాల్గొన్నారు.



డివిడెండ్‌ను పంపిణీ చేస్తున్న కెడిసిసిబి ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

అపారనష్టం...ఆదుకోండి...

అధికారులు వివరించారు. ప్రస్తుతం గింజ కట్టి కోత దశకు చేరుకున్న వరి పైరు నేలవాలిందని, నేలను అంటిన కంకులు మొలకెత్తుతున్నాయని బృందం దృష్టికి తీసుకొచ్చారు. కౌలు రైతు తూముల శ్రీనివాసరావుతో కేంద్ర బృందం ముఖాముఖి మాట్లాడి పంట నష్ట వివరాలు తెలుసుకుంది. పంట పండినా, పండకపోయినా భూ యజమానికి ఎకరానికి 20 బస్తాలు (75 కిలోలు) కౌలు కింద తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని కౌలు రైతు శ్రీనివాసరావు వివరించారు. అనంతరం కేంద్ర బృందం గన్నవరం ఎంపిడిఒ కార్యాలయంలో తుపాను నష్టాలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను పరిశీలించింది. నష్టం వివరాలను కలెక్టర్ డికె.బాలాజీ కేంద్ర బందానికి వివరించారు. కేంద్ర బందంలో హైదరాబాద్ సెంట్రల్ వాటర్ కమిషన్ జలవనరుల మంత్రిత్వ శాఖ సంచాలకులు శ్రీనివాసు బైరి, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ ఉపసంచాలకులు ఆర్తి సింగ్, గ్రామీణాభివద్ధి మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు మనోజ్ కుమార్ మీనా ఉన్నారు. కేంద్ర బందం వెంట రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఎమ్‌డి, కేంద్ర బంద పర్యటన రాష్ట్ర నోడల్ అధికారి ఎస్.డిల్లీరావు, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, గన్నవరం ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ పాలడుగు సత్యనారాయణ, జిల్లా నోడల్ అధికారి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, ఇఇ వెంకటరావు, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్ పద్మావతి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, గహ నిర్మాణ సంస్థ జిల్లా అధిపతి, పౌరసరఫరాలు సంస్థ జిఎం టి శివరామ్ ప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి జె.జ్యోతి, డిటిడబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, జలవనరుల శాఖ ఎస్ఇ మోహన్ రావు, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పంచాయతీరాజ్ ఎస్ఇ రమణ రావు, ఉయ్యూరు, గుడివాడ ఆర్‌డిఒలు బిఎస్ హేలా షారోన్, జి.బాలసుబ్రహ్మణ్యం, శాస్త్రవేత్త సత్యనారాయణ, ఘంటసాల కెవికె సమన్వయకర్త సుధారాణి, గన్నవరం తహశీల్దారు శివయ్య, ఎంపిడిఒ స్వర్ణలత తదితరులు ఉన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి :

సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్రకార్యదర్శి ఎం.హరిబాబు కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీవీ లక్ష్మణస్వామి, పి.రంగారావు పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కేంద్ర బృందాన్ని పునాదిపాడులో కలిసి వినతిపత్రం ఇచ్చారు. అలాగే పంటల సాగుకు పెట్టిన పెట్టుబడి వ్యయం మొత్తాన్ని రైతులకు పరిహారంగా అందించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు కోరారు. పునాదిపాడులో వారు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.శివ నాగేంద్రం, నాగేశ్వరరావు, నాయకులు టి.నరేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వి.శివ నాగరాణి, ఎ.అప్పలస్వామి, ప్రజా సంఘాల నాయకులు పవన్, జాన్ మోజేష్ పాల్గొన్నారు.

గన్నవరంలో రైతు, కౌలు రైతు సంఘాల నేతల వినతి

గన్నవరం ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చిన కేంద్ర బృందాన్ని రైతు, కౌలు రైతు సంఘాల నేతలు టి.వి.లక్ష్మణస్వామి, అజ్మీర వెంకటేశ్వరరావు, మాగంటి సాంబశివరావు, భీమవరపు సుబ్బారెడ్డి తదితరులు కలిసి ఈ మేరకు విజ్ఞాపనపత్రం అందజేశారు.

భూసేకరణ వైపు అడుగులు...

చేయనున్నారు.

అవుటర్ రింగ్ రోడ్డు మొత్తం ప్రాజెక్టులో గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల పరిధిలో 121 గ్రామాలు, 23 మండలాలు భూములు తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఐదు జిల్లాలో సంబంధిత భూ సేకరణ అధికారులు నోటిఫికేషన్ల విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. అభ్యంతరాలు స్వీకరణకు 21 రోజుల గడువును కేటాయించనున్నారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు 6 వరుసలతో 190 కిలో మీటర్ల పొడవున నిర్మించనున్నారు.

CHANGE OF NAME

I, **SHABANA KHALEEL** (Old Name), W/o. **MD BASHA,** Resident of Door No.28-24-38,Hussain Saheb Street, Arundalpet, Vijayawada-520002, NTR District, A.P. I have changed my name as **SHABANA BEGUM** (New Name) W/o. **MD BASHA.** Hereafter my name is known as **SHABANA BEGUM** (New Name) W/o. **MD BASHA** for all purpose

---

CHANGE OF NAME & SURNAME

I, **BELAGUBBANU SREENIVASA RAO** (Old Name), S/o. **DURGA RAO,** Residing at Door No.41-20/3-83, Valluru Vari Street, Krishnalanka, Vijayawada-520013, NTR District, A.P. I have changed my name and surname as **BELAGUBBA NAGA VENKATA SRINIVASA RAO** (New Name) S/o. **DURGA RAO.** Hereafter my name is known as **BELAGUBBA NAGA VENKATA SRINIVASA RAO** (New Name) S/o. **DURGA RAO** for all purpose

---

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దేరంగుల గోపి,** తండ్రి: దేరంగుల రాములు, వయస్సు: 32సం॥, నివాసం: ఇ.నెం.12-29, బిసి కాలనీ, వత్సవాయి గ్రామం, వత్సవాయి మండలం,యన్.టి.ఆర్ జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలుఆస్థి: యన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట సబ్ డి., వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామపంచాయితీ పరిధిలోని ఆర్.యస్.నెం.135/3రు దాఖలా య.0.04 సెంట్లు లేక 193.6 చ॥గ॥ నివేశన స్థలము, ఇందులో నిర్మించబడిన డోర్ నెం.12-39రు,అసెస్మెంట్ నెం.1916రు, గా గల ఆర్‌సిసి డాబా మరియు రేకుల కప్పు గల ఇల్లు, కలప, కప్పు తలుపులు, దర్వాజలు, ఇందులో కరంటు మీటరు నెం. 6333300001526, **డాక్యుమెంట్‌నెం.8069/2025,** కరెంటు ఫిట్టింగ్స్ వగైరాలతో హద్దులు: **తూర్పు**:సిసి రోడ్డు, **దక్షిణము**: దేరంగుల శ్రీను గారి ఇల్లు, **పడమర**: చల్లా హనుమంతు గారి ఇల్లు, **ఉత్తరం**: దేరంగుల రామారావు గారి ఇల్లు.

రాయపూడి శ్రీనివాసరావు
అడ్వకేట్, నోటరీ, జగ్గయ్యపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ,రాజమహేంద్రవరం
I.A. No.858/2025
O.S.No.73/2021

Between:
Pala Sai Nageswara Rao, **...Petitioner/ Plaintiff**
and
Yanamandra Durga Prasad (died)
And Others **...Respondents/ Defendants**

2) Yanamandra Srirama Lakshmi, w/o.late Y. Durga Prasad, Hindu, aged 47 years, D.No. 23-21-25, NRP Road, Mudhigonda Vari Street, Satyanarayanapuram, Vijayawada.

3) Yanamandra Vishnu Viswateja, S/o.late Y. Durga Prasad, Hindu, aged 25 years, D.No. 23-21-25, NRP Road, Mudhigonda Vari Street, Satyanarayanapuram, Vijayawada.

4) Yanamandra Lakshmi Radha Vyshnavi D/o.late Y. Durga Prasad, Hindu, aged 23 years, D.No. 23-21-25, NRP Road, Mudhigonda Vari Street, Satyanarayanapuram, Vijayawada.

...**2, 3, 4 Respondents/ Defendants**

పై నంబరు పిటిషనులో 2, 3, 4 రెస్పాండెంట్స్/ డెఫెండెంట్సు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 27-11-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

VADREVU.V.S.S.మల్లపరాజు
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
10-11-2025 సెల్:9866176772

ప్రకటన
మహారాజశ్రీ 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, విజయవాడ
ఇ.పి.నెం.66/2023 ఇన్ ఓ.యస్.నెం.2119/2021

బిట్వీన్:
తిరుమలశెట్టి రవీంద్రబాబు ...డి.హెచ్.ఆర్/వాది
మరియు
దేవతి ధనలక్ష్మి మరియు ఇతరులు. ....జె.డి.ఆర్స్/ప్రతివాదులు

టు:
జె.డి.ఆర్./ ప్రతివాది నెం.2
డి.ఎల్.ఎన్.శిరోమణి, భర్త: లేటు వెంకటేశ్వర్లు, వయస్సు: 39 సం.లు, నివాసం: డోర్ నెం.768/2-9/1, ఫ్లాట్ నెం.101, ఐబియం. ప్లాజా, మానవ మందిరం రోడ్డు, భవానీపురం, విజయవాడ-12, ఎన్.టి.ఆర్. జిల్లా.

నా క్లయింటు పైనెంబరు దావాలో పై జెడిఆర్/ప్రతివాదికి న్యాయస్థానం ద్వారా నోటీసులు పంపిననూ, సదరు 2వ జెడిఆర్/ప్రతివాది సమను అందుకోకుండా బుద్ధిపూర్వకంగా న్యాయస్థానమునకు హాజరు కావటం లేదు. జె.డి.ఆర్ / ప్రతివాది నెం.2 హాజరు నిమిత్తం ది. 25.11.2025వ తేదీన పై దావా వాయిదా అయి వున్నది. కావున పై జె.డి.ఆర్./ప్రతివాది నెం.2 ది.25.11.2025 న ఉదయం 10.30 గంటలకు పై న్యాయస్థానము నందు ప్రత్యక్షముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టునందు హాజరై తమ ఆక్షేపణలను తెలుపు కోవలెను. లేనియెడల దావాపరోక్షముగా తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 25.11.2025.
విజయవాడ.
05-11-2025.

ఇట్లు,
సి.హెచ్.రాజ్‌కుమార్,
అడ్వకేట్, డోర్ నెం.8-33-28/1,
నూకాలవారి వీధి, వించిపేట,
విజయవాడ-520 001.
సెల్ నెం.9494110304

CHANGE OF NAME

I, **RAJENDRA KUMAR JAIN** S/o VIMAL CHAND JAIN aged 30 years, residing at No 21-116/1, 2nd Floor, Flat No 205 Kalpa Vruksha Residency, Gollapudi, Dist : N T R, Andhra Pradesh-521225. do hereby declare that I have changed my name from **KUHAD RAJENDRA KUMAR JAIN** TO **RAJENDRA KUMAR JAIN,** henceforth, and I shall be known and called as **RAJENDRA KUMAR JAIN** for all purposes, vide affidavit dated 10TH NOVEMBER 2025, sworn before Advocate and Notary **R VISHWANATH** at Bangalore.

IN THE COURT OF THE III ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) : AT VIJAYAWADA.
O.S.No. 1455/2021

Between:
State Bank of India,
Retail Assets Central Processing Center (RACPC)-1, SAR Wing, Represented by its Chief Manager, Vijayawada ...Plaintiff
AND
Kolusu Vijaya Lakshmi and Another ...Defendant

Address:
R/o. D.No.1-54, Maredumaka, Kankipadu, Krishna District.

పై నెంబరు దావాలోని ప్రతివాధి కి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యున్నారు. కావున సదరు 1వ ప్రతివాధి అయిన కొలుసు విజయలక్ష్మి ది. 14-11-2025 వ తేదీన ఉదయం గం 10:30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ, లేదా వకీల్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 14-11-2025

ఇట్లు
V.Raja Suresh,
Advocate,
D.No. 41-18-53,
Krishnalanka,
Vijayawada-13,
Cell:9346221022

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గుడివాడ వారి కోర్టులో
H.M.O.P No.92/2024

Between:
Yadavalli Hari Krishna ...Petitioner
And
Yadavalli Suneetha ,,,Respondent

యడవల్లి సునీత W/o హరికృష్ణ C/o మెరకనపల్లి మునీంద్ర, ఆయుష్ హాస్పటల్ ఉద్యోగి, విజయవాడ, మరియు R/o కొడాలి గ్రామం, ఘంటశాల మండలం కృష్ణాజిల్లా.

పై నెంబర్ H.M.O.P No. 92/2024 లో మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు కోర్టువారు సమన్లు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ఇవ్వటమైనది. కావున పై నెంబరులో వాయిదా రోజు అనగా **ది.20-11-2025** వ తేదీన ఉదయం 10:30 గం॥ లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనగలరు. లేని యెడల సదరు కేసును మీ పరోక్షముగా తీర్మానము కాబడునని ఇందుమూలముగా తెలియ చేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులప్రకారము)

వాయిదా తేది : 20-11-2025

ఇట్లు
ఎన్.ప్రభాకరరావు B.Com.,B.L
కె.రజని B.A., B.L
అడ్వకేట్స్ డోర్ నెం.8/276-1
గుడివాడ శ్రీరామ్‌పురం, గుడివాడ-521301.
తేది:10-11-2025 సెల్ నెం.9441819999

IN THE COURT OF THE III ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) : AT VIJAYAWADA.
O.S.No. 1599/2024

Between:
Chapalle Durga,
Kanjarla Chaitanya,
Chapalle Meghana,
No.3 being minor, rep. by her mother.And Guardian, No.1, Cheppalle Durga...Plaintiff
And
Vijayawada Municipal Corporation and Others .....Defendant

Address:
Defendant.No.3: The District Collector, NTR District.,M.G.Road, Vijayawada.

పై నెంబరు దావాలోని ప్రతివాధి కి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యున్నారు. కావున సదరు 3వ ప్రతివాది అయిన జిల్లా కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా ది. 13-11-2025 వ తేదీన ఉదయం గం 10:30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ, లేదా వకీల్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 13-11-2025

ఇట్లు
V.Raja Suresh,
Advocate, D.No. 41-18-53,
Krishnalanka, Vijayawada-13,
Cell:9346221022

IN THE COURT OF THE III ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) : AT VIJAYAWADA.
O.S.No. 40/2022

Between:
State Bank of India,
Retail Assets Central Processing Centre (RACPC-1), SAR Wing, Rep. by its Chief Manager, Vijayawada ...Plaintiff
And
Mriganka Mallik ...Defendant

Address: R/o. Flat. No. 401, Tower-2, Pinnamaneni Heights, Ramavarappadu, Vijayawada-520008.

పై నెంబరు దావాలోని ప్రతివాధి కి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యున్నారు. కావున సదరు ప్రతివాధి అయిన మృగాంక మల్లిక్ ది. 20-11-2025 వ తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకీల్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షము నందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు ల ప్రకారం)

వాయిదా:20-11-2025

ఇట్లు
V.Raja Suresh,
Advocate, D.No. 41-18-53,
Krishnalanka,
Vijayawada-13,
Cell:9346221022

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు
E.P..01/2017 IN O.S.89/2012

బిట్వీన్:
బొంతు విక్టోరియారాణి ....DHr/వాది
And
భరోతు పాంటియా ...JDr/ప్రతివాది

పై నెంబరు EP షెడ్యూలు దాఖలా జె.డి.ఆర్. తాలూకు స్థిరాస్తిని పై నెంబరు గల దావాలో డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి వేలం కావలసిన స్థిరాస్తిని ది.01-12-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన కోర్టు వారి యెదుట వేలం జరిపించుటకు వాయిదా వేసియున్నారు. కావలసిన వారు వేలం పాటలో పాల్గొని వేలం పాడుకొనవచ్చును.

వేలం కావలసిన స్థిరాస్తి వివరము

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా ఏ.కొండూరు మండలం, చీమలపాడు రెవెన్యూ గ్రామంలోని ఆర్.ఎస్.నెం.13 దాఖలా య.2-00 లు మెరక మామిడి తోట భూమికి హద్దులు:
తూ: భరోతు బిచ్చా గారి భూమి,
ద: భూక్యా మేగ్యా గారి భూమి,
ప: కరవాది కృష్ణయ్య భూమి,
ఉ: భరోతు దేవలి భూమి.

//కోర్టు ఉత్తర్వుల ప్రకారం//

డి.హెచ్.ఆర్. విలువ రూ.20,00,000/ లు,
అమీనా విలువ రూ.14,00,000/- లు
వేలం తేదీ : ది.01-12-2025,

ఇట్లు:
1) **మొగపర్తి సత్యం,** B.A., B.L.,
2) **కోట జమలయ్య** B.A., B.L.,
అడ్వకేట్స్, తిరుపూరు, ఎన్టీఆర్ జిల్లా

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE(F.T.C) AT GUDIVADA.
I.A.No. 65/2025. IN I.A.No. 87/2022.
IN I.A.No.45/2019 IN O.S.NO.489/2012.

Between:
Madala Amar Deep ::Petitioner/Defendant.
And
Madala Thushra Devi, R/o Near Viswabharathi School, Rajendra Nagar, Gudivada, Krishna District.
::: Respondent/Plaintiff.

పై నెంబరు దావాలో I.A / రెస్పాండెంటికి శ్రీ కోర్టు వారు ప్రత్యేమ్నయ ఉత్తర్వులు (Substituted Service) ఇచ్చినందున పై నెంబరు IA లో ఏదైన అక్షేపములు యున్నయెడల ది.28-11-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date 28-11-2025
Kambhampati Ravi
Advocate, Gudivada.
Cell No.9885074158

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE(F.T.C) AT GUDIVADA.
I.A.No. 64/2025. IN I.A.No. 86/2022.
IN I.A.No.21/2019 IN O.S.NO.489/2012.

Between:
Madala Amar Deep ::Petitioner/Defendant.
And
Madala Thushra Devi, R/o Near Viswabharathi School, Rajendra Nagar, Gudivada, Krishna District.
::: Respondent/Plaintiff.

పై నెంబరు దావాలో I.A / రెస్పాండెంటికి శ్రీ కోర్టు వారు ప్రత్యేమ్నయ ఉత్తర్వులు (Substituted Service) ఇచ్చినందున పై నెంబరు IA లో ఏదైన అక్షేపములు యున్నయెడల ది.28-11-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date 28-11-2025
Kambhampati Ravi
Advocate, Gudivada.
Cell No.9885074158

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE(F.T.C) AT GUDIVADA.
I.A.No. 63/2025. IN I.A.No. 85/2022.
IN I.A.No.21/2019 IN O.S.NO.489/2012.

Between:
Madala Amar Deep ::Petitioner/Defendant.
And
Madala Thushra Devi, R/o Near Viswabharathi School, Rajendra Nagar, Gudivada, Krishna District.
::: Respondent/Plaintiff.

పై నెంబరు దావాలో I.A / రెస్పాండెంటికి శ్రీ కోర్టు వారు ప్రత్యేమ్నయ ఉత్తర్వులు (Substituted Service) ఇచ్చినందున పై నెంబరు IA లో ఏదైన అక్షేపములు యున్నయెడల ది.28-11-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date 28-11-2025
Kambhampati Ravi
Advocate, Gudivada.
Cell No.9885074158

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE(F.T.C) AT GUDIVADA.
I.A.No. 66/2025. IN I.A.No. 88/2022.
IN I.A.No.45/2019 IN O.S.NO.489/2012.

Between:
Madala Amar Deep ::Petitioner/Defendant.
And
Madala Thushra Devi, R/o Near Viswabharathi School, Rajendra Nagar, Gudivada, Krishna District.
::: Respondent/Plaintiff.

పై నెంబరు దావాలో I.A / రెస్పాండెంటికి శ్రీ కోర్టు వారు ప్రత్యేమ్నయ ఉత్తర్వులు (Substituted Service) ఇచ్చినందున పై నెంబరు IA లో ఏదైన అక్షేపములు యున్నయెడల ది.28-11-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date 28-11-2025
Kambhampati Ravi
Advocate, Gudivada.
Cell No.9885074158

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
మంగళవారం 11 నవంబరు 2025

గన్నవరం పిహెచ్‌సి కలెక్టర్ తనిఖీ

వైద్యులకు సూచనలిస్తున్న కలెక్టర్, ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, గన్నవరం శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు సోమవారం సాయంత్రం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సమస్యలు తదితర వివరాలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వారు స్త్రీలవార్డును సందర్శించి బాలింతలతో మాట్లాడారు. వైద్యులు బాగా చూసుకుంటున్నారా, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంటున్నాయా అని ఆరా తీయగా, అంతా బాగానే ఉంటుందని సమాధానం ఇచ్చారు. ఆరోగ్య కేంద్రం అభివద్ధి కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు రూ.2.25 కోట్లు మంజూరయ్యాయని, అవసరమైన వైద్య పరికరాలు, అత్యవసర విభాగం భవనం తదితర నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులకు ఈ సందర్భంగా సూచించారు. కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కే రాణి, గన్నవరం తహసిల్దార్ శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేటి నుంచి సివిల్ సర్వీసెస్ జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలను ఈ నెల 11,12,13 తేదీలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా అభివద్ధి అధికారి ఝాన్సీ లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8:30 గంటల నుంచి క్రీడలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, హాకీ, ఫుట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, కబడ్డీ, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, యోగా, సంగీతం, నత్యం వంటి విభాగాల్లో ఎంపికలు జరగనున్నాయన్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఆసక్తి, ఉత్సాహవంతమైన క్రీడాకారులు తమ దరఖాస్తులను నవంబర్ 12వ తేదీ లోపు జిల్లా క్రీడా ప్రాధికార కార్యాలయానికి dsa.krishna2022@gmail.com మెయిల్ ద్వారా పంపవచ్చని తెలిపారు. వివరాల కోసం కబడ్డీ కోచ్ ఎం. కళ్యాణి 94944 78484 ను సంప్రదించాలని ఝాన్సీ లక్ష్మి తెలిపారు.

మీకోసం అర్జీలు సకాలంలో పరిష్కరించాలి: డిఆర్‌ఓ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మీకోసం కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్ర శేఖరావు అధికారులకు సూచించారు. కలక్టరేట్ సమావేశ హాలులో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో మెప్మా పిడి పి.సాయి బాబు,కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలక్టర్ శ్రీదేవి, బందరు ఆర్ డి ఓ, క.స్వాతి పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ప్రజలు అందించిన అర్జీలు నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. జెడ్‌పి సిఈఓ కె.కన్నమ నాయుడు, డిఆర్‌డిఏ పిడి వై.హరి హరనాథ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్, జిల్లా రిజిస్టర్ కె ఎస్ మూర్తి, సర్వే, రికా ర్డుల శాఖ ఏ డి. ఎం జోషిలా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సందర్భంగా నాగాయ లంక మండలం బర్రంకుల గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేయబోతున్న ఉచిత వైద్య శిబిరం పోస్టర్లను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బర్రుంకల పిఎసిఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేపల్లె సంజీవని హాస్పటల్, ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ళు, నేత్ర పరీక్షలు, జనరల్ చెకప్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, సొసైటీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టరు ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాదు, తదితరులు

ప్రమాద బాధితుడికి పరామర్శ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం మండలంలోని సూరంపల్లి గ్రామానికి చెందిన కందిమళ్ళ యగ్నేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ సోమవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా, వంశీ మోహన్ యగ్నేశ్‌ను తన స్థితిగతులు, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. గన్నవరం ఎంపిపి అనగాని రవి, వైసిపి జిల్లా కార్యదర్శి తోట వెంకటేశ్వరరావు (వెంకయ్య) తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న వంశీ

చల్లపల్లిలో...

కవి అందెశ్రీ మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : సుప్రసిద్ధ కవి అందేశ్రీ (అందే ఎల్లయ్య) మృతి తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం అవనిగడ్డలో ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చదువు లేకపోయినా అందేశ్రీకి సహజ కవిత్వం 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు"లాంటి ఎన్నో అజారామారమైన గీతాలను రచించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచించారని తెలిపారు. విజయ భాస్కర్ రచించిన సష్టికర్త కావ్య ఆవిష్కరణ సభలో ఆయనను కలవగా, తనపై ఎంతో అభిమానం చూపారన్నారు. అందే శ్రీ మతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్లు బుధ ప్రసాద్ చెప్పారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజాకవి, రచయిత, మానవతావాది,అనేక పురస్కారాల గ్రహీత అందెశ్రీ మరణం సాహితీ రంగానికి తీరని లోటని పలువురు ప్రజాసంఘాల నాయకులు అన్నారు. సోమవారం చల్లపల్లి లో అందెశ్రీకి ప్రజాసంకల్ప నేతలు కొవ్వొత్తులతో నీరాజనాలు అర్పించారు. అడ్డాడ ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ విశ్రాంత ఉద్యోగి ఉప్పల సాంబశివరావు, దిరిసం వెంకట్రావు, గ్రామ రెవెన్యూ అధికారి నాగమల్లేశ్వరావు, విశ్రాంత ఉద్యోగి ఇసాక్,ఆల్లమూడి ఆదిశేషు,కొలుసు గంగాధర్,మట్టా జేమ్స్, సిద్ధాబత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం ఉయ్యూరు మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : మొంథా తుఫాను కారణంగా నష్టపో యిన రైతాంగానికి ధాన్యాన్ని ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కె శివ నాగేంద్రం అన్నారు. సోమవారం కాటూరు గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఉయ్యూరు మండల మహాసభలో మాట్లాడుతూ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంట నష్టం ఆధారంగా అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రకతి వైపరీత్యాలకు రైతులే అధిక మొత్తంలో నష్టపోతున్నారని కౌలు రైతులకు రైతులకు ఉచిత పంటల బీమా పథకం వర్తింపజేయాలని ఆయన అన్నారు. అనంతరం రైతు సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా అన్నే సుబ్బారావు ఏ. అంజయ్య ఉపాధ్యక్షులుగా కె వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శిగా చింతయ్య సభ్యుడిగా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

సింహాద్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఎదురు మొండి బ్రిడ్జిపై మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు వ్యాఖ్యలు హాస్యాస్పదమని అవనిగడ్డ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు విమర్శించారు. సోమవారం అవనిగడ్డ మండల పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అవనిగడ్డ నియోజకవర్గంలోని ఎదురు మొండి, ఏటి మొగ వద్ద కృష్ణా నదిపై నిర్మించ తలపెట్టిన బ్రిడ్జికి అదనంగా అవసరమైన రూ 60 కోట్ల నిధులు సాస్కి రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సహాయ పథకం కింద నిధులు మంజూరుకు అంగీకరిస్తే, ఓర్వలేక అన్ని తానే చేసినట్లు ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. నాబార్డ్ చైర్మన్ ద్వారా ఎంపీ బాలశౌరి నిధులు తెస్తే అప్పటి ఎమ్మెల్యే ఎవరు?, ముఖ్యమంత్రి ఎవరు? అంటూ చౌకబారు ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఆ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎవరు పని చేశారో, ఎవరితో నాబార్డు నిధులు మంజూరైనా యో నియోజవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. ఇప్పటికైనా అవాకులు, చవాకులు మాట్లాడడం ఆపాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో ప్రజలు మరోసారి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారా యణ, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు లుక్క శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

సవాలు స్వీకరించే ధైర్యం లేక చౌకబారు విమర్శలు : వైసిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పై చేసిన సవాల్‌ని స్వీకరించే ధైర్యం లేక చోటా నాయకులతో చౌకబారు విమర్శలు చేయిస్తున్నారని వైఎస్‌ఆ ర్సిపి నాయకులు తీవ్రంగా విమర్శించారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు , జడ్పిటిసి చింతల పూడి లక్ష్మీనారాయణ విలేకరులతో మాట్లాడుతూ పులిగడ్డ-పెనుమూడి వారధి, ఎదురు మొండి వారధి, కోడూరు రోడ్డు, 22 ఏ నిషేధిత భూముల గురించి ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చెబుతున్న అసత్యాలను నిరూపి ంచేందుకు బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు సవాల్ విసరగా, వాటిని స్వీకరించే దమ్ము ధైర్యం లేని బుద్ధ ప్రసాద్ చోటా నాయకులతో విమర్శలు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంపీ బాలశౌరికి నాబార్డు చైర్మన్ మిత్రుడు అయినందునే ఎదుర్మండి వారధికి రూ 109 కోట్లు నిధులు మంజూరు చేశారని బుద్ధ ప్రసాద్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు అంచనాలు లేకుండా ఎవరో ఒక వ్యక్తి చెబితే నాబార్డ్ నిధులు మంజూరు చేస్తుందా అని ప్రశ్నించారు. ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నలుకుర్తి రమేష్ మాట్లాడుతూ బుద్ధ ప్రసాద్ ఊసరవెల్లి రాజకీయ నాయకుడని గతంలో ఎద్దేవా చేసిన నాయకులు ఇప్పుడు ఆయనను గొప్ప నాయకుడుగా కీర్తించడం, నియోజకవర్గ అభివద్ధి ప్రదాతగా గొప్పలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. విపత్తుల సమయంలో కరోనా, వరదలు సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన నేత సింహాద్రి రమేష్ బాబు అయితే పత్తా లేకుండా పారిపోయిన నేత బుద్ధప్రసాద్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

మహిళను కాపాడిన బస్‌డ్రైవర్‌కు సత్కారం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం-కంకిపాడు రూట్లో ఉప్పులూరు దగ్గర రైవస్ కాలవలోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక మహిళను కాపాడిన గన్నవరం డిపో బస్ డ్రైవర్ కె. శ్రీనివాసరావును, సోమవారం డిపోలో ఘనంగా సత్కరించారు. ఈ సత్కార కార్యక్రమంలో డిపో మేనేజర్, సూపర్వైజర్లు మధు, వెంకటేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు మరియు ఇతర కార్మికులు పాల్గొన్నారు. ప్రమాద సమయంలో శ్రీనివాసరావు చూపిన తెగువ, ధైర్యసాహసాలు మానవతా భావాన్ని అందరూ కొనియాడారు. తెన్నేరు గ్రామానికి చెందిన ఆ మహిళను రక్షించిన అతని ప్రవర్తన సమాజంలోని ప్రతి ఒక్కరికి ప్రేరణనిచ్చేదిగా ఉందని శ్రీనివాసరావును అభినందించారు.

నిరుపయోగంగా ఆర్‌బికెలు

• పని చేయని కియోస్కు • పట్టించుకోని వ్యవసాయ అధికారులు

ప్రజాశక్తి-నందిగామ

రైతు భరోసా కేంద్రాలు నందిగామలో నిరుపయోగంగా మారాయి. రైతులకు సేవలు అందించటంలో రైతు భరోసా కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారులు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. రైతుల కోసం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలు అందడం లేదు. రైతులకు అవసరమైన ఎరువులు పురుగుమందులు, నాణ్యమైన విత్తనాలు ఎమ్మార్పీ ధరకే రవాణా సమస్య లేకుండా అందించాల్సిండగా, యూరియా ఎరువుల కోసం రైతులు పడిన అవస్థలు అన్నీఇన్నీ కావు. ఆర్‌బికె సెంటర్లలోని కియోస్క్ ద్వారా రైతులకు అవసరమైన ఎన్నో సేవలు అందేవి. ప్రస్తుత కియోస్క్ మిషన్లు కూడా పనిచేయడం లేదు. నందిగామ నియోజకవర్గంలోని రైతు సేవా కేంద్రాల్లో కియోస్కు పనిచేయడం లేదు. కోట్లాది రూపాయల యంత్రాలు నిరుపయోగంగా మారాయి. కొన్ని చోట్ల అవి బాగున్నా పని చేయడం లేదంటూ ఆపేశారు. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. వ్యవసాయోత్పత్తులకు మార్కెట్ రేటు, సమీపంలోని మార్కెట్ల వివరాలు, అక్కడి ధరలు, అందులో డిస్ప్లే అయ్యేవి. దీంతో రైతులకు ఖచ్చితమైన సమాచారం తెలిసేది. ముఖ్యంగా వాతావరణ సమాచారం, వాతావరణ మార్పులు ఏ సీజన్లో ఏఏ పంటలు సాగు వేస్తే మంచి ఫలితాలు వస్తాయనే సమాచారం లభించేది. నాడు రైతులకు ఎంతో ఉపయోగంలో ఉన్న సేవలు నేడు అందకుండా పోయాయి. రైతుసేవా కేంద్రాల్లో కియోస్కు సాంకేతిక కారణంగా పనిచేయడం లేదని నందిగామ అగ్రికల్చరల్ ఎడి శ్రీనివాసరావు తెలిపారు. కియోస్కుల వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక పంపామని తెలిపారు. మరోసారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు మరిన్ని సేవలు అందిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చిత్ర కళా సంత పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రాష్ట్ర కల్చర్ అండ్ క్రియేటివిటీ కమిషన్ విభాగం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో తెలుగు వరల్డ్ ఆర్టిస్ట్స్ ఆర్ట్ సోసైటీ (టిడబ్ల్యుఎఎఎస్) ఆధ్వర్యంలో జరగబోయే 4వ చిత్రకళా సంత పోస్టర్‌ను సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. గురునానక్ కాలనీలోని ఎంపి కార్యాలయంలో ఎంపి శివనాథ్‌ను టిడబ్ల్యుఎఎఎస్ జనరల్ సెక్రటరీ బాలయోగితో పాటు సోసైటీ సభ్యులు కలిశారు. చిత్రకళకారులకు ప్రోత్సహంతో పాటు మార్కెట్ కల్పించటానికి చిత్ర కళా సంతను వచ్చే నెల 14వ తేదీ దూరదర్శన్ అండ్ టీటీడీ కళ్యాణ మండపం రోడ్డులో నిర్వహిస్తున్నట్లు ఎంపి తెలిపారు. సామాన్యుల ఇంటిలో కూడా ఒక పెయింటింగ్ వుండాలనే ధ్యేయంతో చిత్ర కళకారులు తక్కువ ధరలకే పెయింటింగ్స్‌ను అమ్మకానికి పెడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుఎఎఎస్ ఉపాధ్యక్షులు టి.వెంకటరావు, ఎ.రాము, జాయింట్ సెక్రటరీ మురళీకృష్ణ, కన్వీనర్ మీనాక్షి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్‌వర్మ పాల్గొన్నారు.

రాష్ట్ర క్రీడలకు ఎంపిక

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల చైర్మన్ జొన్న వీరబాబు తెలిపారు. 17, 14 సంవత్సరాల విభాగంలో ఎం.బొమ్మ శ్రీ. షేక్ ఫజియా ఆలీ ఎంపికైన్నట్లు తెలిపారు. కరస్పాండెంట్ సిహెచ్ కృష్ణారావు, డైరెక్టర్ ఎస్.మణికంఠ విద్యార్థులను అభినందించారు.

సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని సత్యనారాయణపురం సాయిబాబా గుడి ఎదురుగా పట్టణానికి చెందిన గోపు కిరణ్ కుమార్ ఏర్పాటు చేసిన ఆర్కా సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంట్‌ను సోమవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్లపై లేదా వ్యాపార సంస్థలపై సోలార్ ప్యానెల్స్ అమర్చుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరాం చిన్నబాబు, నూకల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

'నారాయణ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్, డెమోక్రటిక్ ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో రెడ్డిగూడెం శ్రీ నారాయణ హైస్కూల్ విద్యార్థులు వివిధ భాగాల్లో తమ ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయులు వి.రాధాకృష్ణరెడ్డి తెలిపారు. విద్యార్థులకు అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహన్‌రావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు యంవి శ్రీనివాస్‌రావు, పాఠశాల కరస్పాండెంట్ కె కోటిరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

కౌన్సిలర్ కుమారుడికి టెండర్లు ఎలా ఇస్తారు?

చైర్‌పర్సన్‌కు డీసెంట్ నోట్ అందజేస్తున్న వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్ పర్సన్ కె.నిర్మల అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎజెండాలోని 55 అంశాల్లోని కొన్ని అంశాలపై వైసీపీ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తూ డీసెంట్ నోట్ అందజే శారు. టిడిపి కౌన్సిలర్ కుమారుడికి టెండర్లు ఎలా ఇస్తారని వైసిపి కౌన్సిలర్లు పాలక పక్షాన్ని ప్రశ్నించారు. అజెండాలో 21 నుండి 55 అంశాల వరకు కౌన్సిలర్ పసుపులేటి శేఖర్‌బాబు కుమారుడి పేరు మీద టెండర్లు పిలవడం మున్సిపల్ చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో అవకతవకలు ఉన్నాయని వ్యతిరేకించిన సింగిల్ టెండర్లనే మళ్లీ కౌన్సిల్ ఎజెండాలోకి తీసుకొచ్చి ఆమోదించుకుంటారా అని నిలదీశారు. దీనిని తాము ఆమోదించమని వ్యతిరేకిస్తున్నట్లు చైర్ పర్సన్‌కు డీసెంట్ నోటీసులు వైసిపి కౌన్సిలర్లు అందజేశారు. నగర పంచాయతీలో సాధారణ నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. పట్టణంలోని 20 వార్డులకు సమానంగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేయాలని ఏకపక్షంగా చేస్తే సహించేది లేదన్న వైసిపి కౌన్సిలర్లు 21 నుండి 55 వరకు ఉన్న అంశాలను రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో టిడిపి, వైసిపి కౌన్సిల్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఈ సమావేశంలో కమిషనర్ మనోజ, శానిటరీ ఇన్ స్పెక్టర్ సంతోష్, టీపీఓ నాగమల్లేశ్వరరావు, ఏ ఈ లోకేష్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిలర్ రాజీనామా

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 18వ వార్డు కౌన్సిలర్ దారా పద్మ నీలిమ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె చైర్ పర్సన్‌కు, కమిషనర్ మనోజకు రాజీనామా లేఖను అందజేశారు. ఇటీవల చైర్పర్సన్ ఎన్నిక సందర్భంగా వైసిపి నుంచి టీడీపీలో చేరారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు చెబుతున్నప్పటికీ ఆమె భర్త ఆక్రమ దుకాణ సముదాయం నిర్మించినందున విద్యుత్ కనెక్షన్ తొలగించాలని, వైసీపీ ఫిరాయింపు కౌన్సిలర్ మూడు దుర్గారావు ఫిర్యాదు చేయడమే రాజీనామాకు కారణమని తెలుస్తోంది.

సంగం డెయిరీ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : చిట్టినగర్ సెంటర్లో కార్తికేయ సంగం డెయిరీ పార్లర్‌ను రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ప్రారంభించారు. సంగం డైయిరీ పాల ఉత్పత్తులు చిట్టినగర్ వాసులకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్తికేయ సంగం డెయిరీ పార్లర్ ప్రోప్రైటర్ నాగోతి నాగ దుర్గారావుని అభినందించారు. సంగం డెయిరీ పాలు, పాల ఉత్పత్తులతో పాటు స్వీట్స్, బాదం పాలు. జున్ను, కోవా, బాస్మతి, పన్నీరు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ప్రోప్రైటర్ నాగోతి నాగ దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ భాగ్యలక్ష్మి వైసీపీ పశ్చిమ ఇన్చార్జి వెల్లంపల్లి శ్రీనివాస్, కూటమి నేతలు అడ్డూరి శ్రీరామ్, ఎంఎస్ బేగ్, పేరాబత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరువూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలల్ని ప్రైవేటీకరించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 12న తిరువూరులో ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాసు తెలిపారు. ఈ మేరకు వాల్‌పోస్టర్‌ను పార్టీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావ్యతిరేక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని, పేదలకు వైద్య విద్య దూరం చేసేందుకే వైద్య కళాశాలల్ని ప్రైవేటీకరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగట్ల సుధారాణి, పి.సుధారాణి, యరమల రామచంద్రారెడ్డి, లోకేశ్వరరెడ్డి, తాళ్ళూరి నవీన్, చలమాల సత్యనారాయణ పాల్గొన్నారు.

వత్సవాయి: పెనుగంచిప్రోలు గ్రామ వైసిపి అధ్యక్షులు గుడిమెట్ల శంకర్రావు, మండల అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. 12న తన్నీరు నాగేశ్వరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపూర్ గాంధీ, ఉట్లా నాగేశ్వరరావు, బత్తుల రామారావు పాల్గొన్నారు.

బాలోత్సవంలో శ్రీనిధి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నంబూరులో నిర్వహించిన జాతీయ స్థాయి బాలోత్సవంలో తిరు వూరు శ్రీనిధి స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. సంప్రదాయ వేషధారణ (సబ్ జూనియర్స్ విభాగం)లో మూడవ తరగతి విద్యార్థి సుతారి దీప్తిశ్రీ ద్వితీయ బహుమతి సాధించగా, ఏకపాత్రాభినయం విభాగంలో 9వ తరగతి విద్యార్థి నామ అవినాష్ తృతీయ బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ ముత్యాల కిషోర్‌బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) ఎన్‌టిఆర్ జిల్లా 79 వ కౌన్సిల్ సమావేశం పట్టణంలోని ఉక్కు కళా వేదికలో సోమవారం జిల్లా అధ్యక్షులు వేముల భిక్షమయ్య అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహాయింపు ఇవ్వాలని, దీనిపై ఎస్టీయూ ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయటం జరిగిందని తెలిపారు. బదిలీ అయినప్పటికీ ఇంకను రిలీవ్ కాని ఉపాధ్యాయుల స్థానంలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను లేదా 1998 క్వాలిఫైడ్ టీచర్లను నియమించి బదిలీ పొందిన ఉపాధ్యాలందరని రిలీవ్ చేయాలని కోరారు. ప్లస్ టు పాఠశాలల్లో ఖాళీలను ఉద్యోగోన్నతుల ద్వారా లేదా అర్హులైన ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఓపిఎస్ అమలుపై ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెంటనే ప్రకటించాలని, అదేవిధంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ ఎకౌంట్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు ఎస్.రామచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ్‌కిషోర్, రాష్ట్ర కార్యదర్శి ఎం.బసవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుగ్రహ ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీహరి, రాష్ట్ర కౌన్సిలర్ నరసింహారావు, జగ్గయ్యపేట మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.రాజేంద్ర, జె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సిపి బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సిపి బ్రౌన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలుగు భాషా సాహిత్య ఔన్నత్యాన్ని కాపాడిన మహనీయుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కొనియాడారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో సిపి బ్రౌన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రౌన్ చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రౌన్ స్ఫూర్తితో తెలుగు భాషా పరిరక్షణకు తెలుగు వారంతా నడుము కట్టాలని పిలుపునిచ్చారు. 2009 లండన్ లోని కౌన్సిల్ గ్రీన్ స్మశాన వాటికలో ఉన్న బ్రౌన్ సమాధి దురవస్థ చూసి లండన్ తెలుగు సంఘాల ద్వారా రూ రెండు లక్షలు ఖర్చుపెట్టి పునరుద్ధరింప చేశామని బుద్ధ ప్రసాద్ చెప్పారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ద్వారా బ్రౌన్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేసిన వెంటనే అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు బుద్ధ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, డిసి వైస్ చైర్మన్ బొచ్చు రఘునాథ ప్రసాద్, మల్లాయి చి ట్టూర్పు సర్పంచ్ ఆవుల రేవతి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు : పాడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పలు రకాల ప్రోత్సాహాలను తీసుకొచ్చిందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మండల పరిధిలోని ఎలకుర్రు గ్రామంలో పాల కేంద్రం వద్ద 124 మంది పాల ఉత్పత్తిదారులకు బోనస్‌ను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు డైరీ ఏర్పాటు చేసుకోవడానికి గోకులం చెట్లు ఏర్పాటు చేసుకోవడానికి తగిన నిధులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో బాధితుల సమస్యలు పరిష్కరించాలి : ఐద్వా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : టిడ్కో ఇళ్ల ప్లాట్ల లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని ఐద్వా మచిలీపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్ర శేఖరరావుకి మీ కోసం కార్యక్రమంలో కలసి వినతి పత్రం అందజేశారు. 2017 సంవత్సరంలో పేదల గృహాల కొరకు అప్పటి తెలుగుదేశం గవర్నమెంట్ పేదమధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇస్తామని మచిలీపట్నం మున్సిపల్ పరిధిలోని పేద ప్రజల వద్ద రూ 500 నుండి 12,500 అలాగే 25,000 రూపాయలు చొప్పున మున్సిపల్ ఆఫీసులో పేర్లు నమోదు చేసుకుని డబ్బులు కట్టించుకున్నారని. గృహాలు నిర్మాణం జరిగి ఇప్పటికే ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా అనేకమంది నిరుపేదలకు నేటికీ ఇళ్ళు ఇవ్వలేదన్నారు. అలాగే రుద్రవరంలో నిర్మాణం చేసిన గృహాలకు 2025 ఉగాది రోజున ప్రభుత్వం పండగ సందర్భంగా ప్రజలకు ఇల్లు కట్టి ఇస్తున్నామని ఆర్భాటంగా పెద్ద ఎత్తున ప్రచారం చేసి పట్టాలిచ్చారని, కానీ ఆ గృహాలు వసతులకు నోచుకోలేదన్నారు. అప్పులు చేసి ప్రభుత్వానికి కట్టిన డబ్బులకు వడ్డీలు కట్టలేక ఇంటి అద్దెలు కట్ట లేక అనేక రకలుగా ఇబ్బందులు పడుతున్న పేద మధ్య తరగతి వర్గాల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మహిళా సంఘము నగర కార్యదర్శి కె. సుజాత, కోశాధికారి పి. లక్ష్మి, బూర. భవాని, సిఐటియు, నాయకులు బూర.సుబ్రమణ్యం, సిహెచ్ జయరావు, కాటూరి నాగభూషణం, లబ్ధిదారులు ఉన్నారు.

డంపింగ్ యార్డ్ తొలగించాలని ధర్నా

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని తేలప్రోలు గ్రామ నడిబొడ్డున ఉన్న డంపింగ్ యార్డ్ వలన కలుగుతున్న ప్రజారోగ్య సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ సిపిఎం నేతృత్వంలో గ్రామస్తులు సోమవారం ధర్నా నిర్వహించారు. గ్రామ నడిబొడ్డున ఉన్న డంపింగ్ యార్డ్ వలన చెత్త కుళ్ళిపోయి దుర్వాసన వ్యాపిస్తుందని, దీని వలన అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఈ డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని, ప్రజారోగ్యాన్ని కాపాడాలని వారు కోరారు. అనంతరం సమస్యల తో కూడిన వినతిపత్రం పంచాయతీ సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, మండల పార్టీ సభ్యులు మాగంటి సాంబశివరావు, పార్టీ సీనియర్ నాయకులు భీమవరపు సుబ్బారెడ్డి, రహమాన్, ఐటిఐ కాలేజీ సిబ్బంది సిహెచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమాచారం డిజిటలైజేషన్

- అపార్ ఐడిలపై కెయులో వర్క్‌షాప్

మాట్లాడుతున్న కెయు విసి కె. రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : విద్యా ర్థుల పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపడుతోందని ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య కె రత్నషీలా ఏర్కొన్నారు. సోమవారం కృష్ణా యూనివర్సిటీలో అపార్ ఐడీల మీద అవగాహన కోసం ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మొత్తాన్ని డిజిటైజ్ చేసే క్రమంలో విద్యార్థుల రికార్డులు అన్నిటిని డిజిటలైజేషన్ చేయడం కోసం ఆధార్ తరహాలో వన్ నేషన్ - వన్ స్టూడెంట్ ఐడి పేరుతో అపార్ ఐడి అనే ఒక స్టూడెంట్ అకడమిక్ ఐడిని విద్యార్థుల ఫోన్ నెంబర్ తో అనుసంధానం చేసి రూపొందిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ అపార్ ఐడిని ఉపయోగించుకుని ముందు ముందు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడినుండి అయినా విద్యార్థులు వాళ్ళ సర్టిఫికెట్లను డౌన్లోడ్ చేసుకునే సదుపాయం ఉంటుందన్నారు. ఈ అవగాహనా సదస్సుకు ఆంధ్ర కేసరి,ఆచార్య నాగార్జున, కృష్ణా యూనివర్సిటీ పరిధిలోని వివిధ అటానమస్ కళాశాలల్లో అపార్ ఐడీలో పర్యవేక్షించే సమన్వయకర్తలు హాజరవగా, ఢిల్లీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమన్వయకర్త రోహిత్ కశ్యప్, జోనల్ సమన్వయకర్త రవి పాండే పాల్గొని ఈ అపార్ ఐడి ల మీద వివిధ కళాశాల నుండి వచ్చిన వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నుండి అనిల్ కుమార్, ఎల్లారెడ్డి హాజరయ్యారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, డా. ఎం బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్సి ప్రస్తుత జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె.యస్.లక్ష్మణరావుచే రచించిన జాతీయ మెరిట్ స్కాలర్షిప్ పుస్తకాలను మొవ్వ ఎస్ఎంకె జెడ్‌పి హెచ్ పాఠశాలలో 8వతరగతి జాతీయ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు రాస్తున్న 24 మంది విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.ఉమా, సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.శ్రీదేవిలు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మొవ్వ మండల అధ్యక్ష,ప్రధాన కార్యద ర్శులు రవీంద్ర, రత్నగిరి రావు మండల కోశాధికారి శివనాగరాజు, మండల కార్యదర్శి నాగశ్రీనివాస్, లంకేశ్వరరావు, మంత్రిపాలెం యూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాబుపాల్గొన్నారు.

వరి కోతలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండ లంలో కూచి పూడిలో వరికోతలు సోమ వారం నుంచి ప్రారంభమై య్యాయి. ప్రస్తుతం వాతావరణం అనుకూ లంగా ఉండడంతో ఎం.టి .యు. 1061, ఎం.టి.యు.1318 తదితర రకాలను సాగుచేసిన రైతులు కోతలను కూలీలతో ప్రారంభించారు.

డిఎస్ ప్రసాద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : సిపిఎం గన్నవరం మండల పార్టీ ఆధ్వర్యంలో డి.ఎస్.ప్రసాద్ 5వ వర్ధంతి సభ ఆదివారం స్థానిక చింతపల్లి పాపారావు భవన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పార్టీ కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా మాట్లాడిన సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ ప్రసాద్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఎపి కౌలు రైతు సంఘం నాయకులు టి.వి. లక్ష్మణస్వామి మాట్లాడుతూ రైతు సంఘం ఉద్యమాన్ని కదిలించడంలో, గన్నవరం నియోజకవర్గంలో సంఘాన్ని నిర్మించడంలో ప్రసాదు కీలక భూమిక పోషించారన్నారు. మండల పార్టీ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, పార్టీ మండల నాయకులు సూరగాని సాంబశివరావు, టౌన్ పార్టీ నాయకులు మిరప నాగేశ్వరరావు, గుండిమెడ ఉదయ్ భాస్కర్, రైతు సంఘం నాయకులు ఆవుటపల్లి సాంబయ్య, ఆరేపల్లి బాబూరావు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో కమిషనర్

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో శ్రీ సుబ్రహ్మణ్యే శ్వర స్వామిని ఏపీ స్టేట్ రిజిస్టర్ కమిషనర్ ఎస్ .ఎస్ .శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన ఆయనకు ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదనరావు ఆలయ మర్యాద లతో ఘనంగా సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండల పరిధిలోని అరిసేపల్లి గ్రామ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. పిఎసిఎస్ అధ్యక్షులు వన్నెంరెడ్డి శ్రీనివాస్ రవి కుమార్ ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ట్రక్ షీట్ ను అందజేశారు. ప్రతి ఒక్క రైతు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ టీడీపీ ఇన్ ఛార్జ్ అమ్మిరెడ్డి శివయ్య, పిఎసిఎస్ సభ్యులు డిడ్డి రాజు, గోవాడ వెంకటేశ్వరరావు, గ్రామ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ బొప్పు డి చంటి, నీటి సంఘం అధ్యక్షులు చండిక ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గూడూరు డిసి చైర్మన్ పోతన స్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు. మండల ఏఓ శివరామకృష్ణ, బాసంశెట్టి శ్రీను, ముదినేని కొండ, గోపి నాగబాబు,ఎస్ ఏ బేగ్, బత్తిన వీరబాబు, పడవల త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతుల స్వీకరణ

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలని, మరింత మెరుగైన, సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో విధానపరమైన లోపాలు (ప్రొసీజర్ లాప్సెస్) లేకుండా చూడాలని చెప్పారు. అర్జీల పరిష్కారం సరిగా నిర్వహించని అధికారులపై చర్యలకు వెనుకాడబోనన్నారు. ఫిర్యాదుల ఆడిటింగ్ ను నిక్కచ్చిగా చేయాలని చెప్పారు. కీలక ప్రగతి సూచికల(కేపిఐ), నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని చెప్పారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు మొత్తం 155 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం విఎంసిలో సోమవారం జరిగింది. ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించిన ఇన్‌చార్జి కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో అధికారులందరూ పరిశీలించాలని అన్నారు. అర్జీదారులకు వారి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందిస్తామన్న భరోసాని ఇవ్వడమే కాకుండా వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 19 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డిసిపి ఉదయారాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 88 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని డిసిపి ఆదేశించారు.

నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-విజయవాడ: నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా నాగుల్ మీరా, 15 మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం తాడేపల్లిలోని అన్నపూర్ణ కన్వెన్షన్‌లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎంపీ కేశినేని శివనాథ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భీమశంకరరావు ఆధ్వర్యంలో కె.నాగుల్ మీరా నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా ఆ కార్పొరేషన్‌కి చెందిన 15 మంది డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భీమశంకర రావు, నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్మృతివనం పేరుతో కోట్లు దోచేశారు : అనూష

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: భారత రాజ్యాంగాన్ని సృష్టించిన డా బిఆర్ అంబేద్కర్‌ను ఒక పార్టీకే అపాదిస్తూ వ్యాఖ్యలు చేయడం సరికాదని జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష అన్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో నిర్మించిన అంబేద్కర్ స్మృతివనాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వైసీపీ శ్రేణులు పన్నాగం పన్నుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బుజ్జి, దాసి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

214 మందికి కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని నవపేట గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఎంపిక చేసిన 214 మందికి కళ్లజోళ్లను జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ అందజేశారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 23 వేల మందికి ఉచితంగా వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు. వెయ్యి మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ వెంకట నరసింహారావు, నవపేట సొసైటీ అధ్యక్షుడు చింత వెంకటేశ్వరరావు, టిడిపి ప్రముఖులు నంబూరు కొండలు, ఆనందరావు, కసుకుర్తి దశరథ రామారావు తదితరులు పాల్గొన్నారు.

వేద పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: పోరంకిలోని వేద పాఠశాలను సోమవారం దుర్గగుడి చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ, కార్య నిర్వహణ అధికారి వి.కె.శీనా నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వేద పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వేద విద్య, వసతులు గురించి చర్చించారు. గతంలో ఆదేశించిన పనులు ఎంతవరకు పూర్తయినవో రివ్యూ సమీక్ష చేశారు. విద్యార్థుల ఆట మైదానంలో కలుపు మొక్కలు తొలగింపు, బిల్డింగ్ స్లాబ్ రిపేర్లు త్వరతగతిన చేయాలని అదేశించారు. వేద పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన అన్ని పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబును ఆదేశించారు.

స్మార్ట్ మీటర్ల బిగింపును అడ్డుకున్న ప్రజలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: 50వ డివిజన్ బంక కామరాజు వీధిలో ఇళ్లకు ఆదాని స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ విద్యుత్ వినియోగదారులు అడ్డుకున్నారు. వినియోగదారులకు మద్దతుగా నిలిచిన డివిజన్ సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, డివిజన్ నాయకులు విక్రం శ్రీనివాస్, పోతున రంగారావులు ఇళ్లకు బిగించిన బిగించిన స్మార్ట్ మీటర్లను తీయించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యుత్ చార్జీలు పెంచమని, గత ప్రభుత్వం చేసుకున్న తప్పుడు ఒప్పందాలు రద్దు చేస్తామని, స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టమని లోకేష్ ప్రతిపక్షంలో ఇచ్చిన పిలుపునిచ్చారని గుర్తు చేశారు. నేడు అధికారంలోకొచ్చి మాట మార్చి ప్రజలపై 25 వేల కోట్ల విద్యుత్ భారాలు వేసి, ఆదాని స్మార్ట్ మీటర్లని ఆగమేఘాల మీద బిగించడానికి ప్రయత్నించడం విద్యుత్ వినియోగదారులకు వెన్నుపోటు పొడవడమేనని మండిపడ్డారు. విద్యుత్తు 2025 కేంద్ర ప్రభుత్వ సవరణలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించి విద్యుత్ రంగాన్ని ఆదాని కార్పొరేట్ కంపెనీల చేతిలో వెళ్ళకుండా అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ స్మార్ట్ మీటర్లకు, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని తెలిపారు.

బ్రిటానియా బోర్బన్ నూతన ఉత్పత్తులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బ్రిటానియా, డబ్ల్యుపిపి మీడియా కలిసి బోర్బన్‌ఐటీ ఛాలెంజ్ 2.0ను మరింత కొత్త రూపంలో ప్రారంభించాయని సంస్థ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీజన్లో గూగుల్ జెమిని, ఎలెవన్ లాబ్స్ ఆధారంగా రూపొందించిన ఏఐ ఆధారిత వాయిస్-ఇంటరాక్టివ్ వేదిక ద్వారా వినియోగదారులు వంటకాలను తమ స్వరంతో సృష్టించవచ్చని తెలిపారు. బ్రిటానియా సంస్థ ఎప్పటికప్పుడు కొత్త ఉత్పత్తులను వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అందిస్తుందన్నారు.

సిఐ కొండలరావుకు సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: మొంథా ఫైటర్ అవార్డును సిఎం చేతుల మీదుగా కొత్తపేట సిఐ చిన్నకొండలరావు అందుకోవడం శుభ పరిణామమని శాంతి కమిటీ సభ్యులు బొబ్బిలి లీలా కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం సిఐను సత్కరించారు. కొండ ప్రాంతంలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి వారిని పునరావాస కేంద్రాలకు పంపించి ఎంతో మందిని అదుకుని ఎటువంటి ప్రమాదం జరగకుండా చేశారన్నారు.

ఆర్‌టిఐహెచ్ ఇగ్నైట్ సెల్ ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ: యువ మేధస్సుకు చుక్కాని రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) అని యువ పారిశ్రామికవేత్తలను చేయిపట్టి నడిపించేందుకు, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఈ హబ్, స్పోక్ ద్వారా సరికొత్త చొరవ చూపడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఆర్‌టీఐహెచ్ ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేయగా.. కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు సందర్శించారు. అయిదు స్టార్టప్‌ల వ్యాపార నమూనాలను ప్రదర్శించగా.. ఆయా స్టార్టప్‌ల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణల రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు ఏర్పాటుచేసిన ఆర్‌టీఐహెచ్ హబ్, స్పోక్‌లు విశేషంగా కషిచేస్తున్నాయని.. ఇగ్నైట్ సెల్ ద్వారా ఈ హబ్ కార్యకలాపాలు, అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

మొబైల్ దొంగల గ్యాంగ్ పట్టివేత

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విజయవాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు లాక్కెళ్లే ముగ్గురు సభ్యుల గ్యాంగ్‌ను జీఆర్పీ మరియు ఆర్పీఎఫ్ సంయుక్త బందం పట్టుకుంది. స్టేషన్ హౌస్ అలీ బైగ్ ఇన్‌స్పెక్టర్ బందానికి నాయకత్వం వహించారు. ఈ మేరకు నిందితుల నుండి సుమారు రూ.9 లక్షల విలువైన 45 మొబైల్‌లను స్వాధీనం చేసుకున్నారు.ప్రధాన నిందితుడు బంగారు రాంబాబు, మొబైల్ దొంగిలించిన తర్వాత కూడా ఫోన్ ఆన్ చేసి, బాధితులకు ఫోన్ చేసి జీఆర్పీ,ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌గా పేర్కొంటూ నటిస్తాడని అధికారులు తెలిపారు. బాధితుల నుంచి మొబైల్ లాక్ వివరాలు, ఆధార్ కార్డు సేకరించి, తర్వాత వారి బ్యాంకు ఖాతాల నుండి గూగుల్ పే, ఫోన్ పే ఇలా నుండి లావాదేవీలు నిర్వహించేవాడని రైల్వే పోలీస్ అధికారులు తెలియజేశారు.నిందితులను రిమాండ్‌కు తరలించారు.

లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా వెంకటరమణి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: పశ్చిమ నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకురాలు వెంకటరమణి రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెకర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులకు అండగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-విజయవాడ: సీనియర్ న్యాయవాది, మాజీ కృష్ణాజిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు పి గౌతమ్ రెడ్డిపై, అలాగే తిరుపతి న్యాయవాది ఏ రాజశేఖర్‌పై జరిగిన భౌతిక దాడులను ఖండిస్తూ సోమవారం బెజవాడ బార్ అసోసియేషన్ , కష్ణాజిల్లాలో ఉన్న ఇతర న్యాయవాదుల సంఘాలు అందరూ కలిసి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ గత నెల 12న తాను ప్రతిరోజు వాడే కారును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోలు పోసి తగలబెట్టారని, అంతేకాకుండా తన నివాసం వద్ద తనపై దాడి చేయాలన్న ఉద్దేశంతో రెక్కీ నిర్వహించినట్లు పోలీస్ రిపోర్టు ఇచ్చారని అన్నారు. అయితే పోలీసు వారు తగు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. సోమవారం మరలా బెజవాడ బార్ అసోసియేషన్‌కు అర్జీని అందజేయగా, దానిపై న్యాయవాదులందరూ కోర్టు విధులను బహిష్కరిస్తూ సంఘీభావం తెలియచేసినందుకు సభ్యులకు కతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. బీబీఏ ప్రెసిడెంట్ ఎ కె బాష మాట్లాడుతూ ఆఫీసు సమయం కానీ టైం లో దాడి జరిగిందని, అదే ఆఫీసు టైం లో దాడి జరిగి ఉంటే ప్రాణ నష్టాలు, ఆస్తి నష్టాలు ఎక్కువగా ఉండేవని అన్నారు. దేవుని దయ వలన ఆస్తి నష్టం మాత్రమే జరిగిందని, ప్రాణనష్టం జరగలేదని అన్నారు.దీనిలోని నిందితులను అరెస్టు చేసి కుట్రని చేదించే వరకు న్యాయవాది గౌతమ్ రెడ్డికి ప్రాణహాని ఉందని అన్నారు. ఇప్పటికయినా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వారు తగు చర్యలు తీసుకొని నిందితులను సత్వరమే పట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం న్యాయవాదులు అందరూ కలిసి కోర్టు నుంచి పాదయాత్రగా సిపి ఆఫీస్‌కు వెళ్లి వారి రిపోర్ట్‌ను పోలీసు వారికి సమర్పించారు. న్యాయవాది గౌతమ్ రెడ్డిపై దాడికి యత్నించిన వారిని పట్టుకుని బాధితునికి న్యాయం జరిగేలా చూడాలని న్యాయవాదులు ఈ సందర్భంగా పోలీసు అధికారులను కోరారు.

స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తకు సత్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి : తన ఇంటి పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తగా పదకొండు సంవత్సరాలుగా సేవలందిస్తున్న భారతి స్ఫూర్తిదాయక మహిళ అని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తగా పకొండు సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తూ,సన్ ఫ్లవర్ స్ప్లెండర్ సిటీకి వెళ్లే దారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కడియాల భారతిని సోమవారం సురేష్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజసేవ చేయడానికి వయసు అడ్డంకి కాదని భారతి నిరూపిస్తున్నారన్నారు. నేటి సమాజంలో స్వచ్ఛత,శుభ్రత అనేవి ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని అన్నారు.చల్లపల్లి గ్రామం స్వచ్ఛత,శుభ్రతకు మారుపేరుగా దేశవ్యాప్త గుర్తింపు తీసుకు రావడంలో భారతి లాంటి పలువురు కార్యకర్తల కషి,శ్రమ చిరస్మరణీయమన్నారు. కుటుంబంలో జరిగే శుభకార్యాలను పూర్తిస్థాయిలో ప్లాస్టిక్,కాలుష్య రహితంగా నిర్వహిస్తున్న భారతి పలువురికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. తద్వారా చల్లపల్లిలో కాలుష్య రహిత వేడుకలకు నాంది పలికారన్నారు. ఇంటితోపాటు నివసిస్తున్న గ్రామాన్ని కూడా పూర్తి స్వచ్ఛత,శుభ్రత సాధించేలా కొనసాగుతున్న కార్యక్రమాల్లో కీలకంగా ఉంటున్న భారతి నేటి, భవిష్యత్ తరాల మహిళలకు ఆదర్శనీయురాలని సురేష్ బాబు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేడేపల్లి సుబ్బారావు,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-మోపిదేవి : దేశ, విదేశాల్లోని స్వచ్ఛంద సంస్థల సేవలతో దివిసీమకు మేలు చేసిన నేత ఎంపీ కృష్ణారావు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లిలోని శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి దేవస్థానం వద్ద మండపంలో కష్ణారావు శత జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దకళ్లేపల్లి ఆధ్వర్యంలో ఉచిత కేన్సర్ వైద్య శిబిరం, ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, లయన్స్ డిస్ట్రిక్ట్ 316డీ గవర్నర్ వీవీపీఎస్ ఆంజనేయులు విచ్చేసి శిబిరాలను ప్రారంభించారు. ముందుగా కష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దకళ్లేపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గొర్రెపాటి రమేష్ చంద్రబాబు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు, దేవస్థాన ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, లయన్స్ జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, సర్పంచ్ అరజా సంధ్యారాణి పాల్గొన్నారు.

డిపాజిట్లతో భవిష్యత్తుకు భరోసా

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని మెరకనపల్లి గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద ప్రత్యేక డిపాజిట్ల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామ ప్రముఖులు ఆకుల శ్రీనివాసరావు దంపతులు సొసైటీలో లక్ష రూపాయలు డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు దంపతులను సోమవారం చైర్మన్ సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతులకు చైర్మన్ సుబ్బారావు డిపాజిట్‌లపై అవగాహన కల్పించారు. పిఎసిఎస్ లలో ప్రతి ఒక్కరూ డిపాజిట్ చేసుకోవచ్చునని తెలిపారు. డిపాజిట్ల ద్వారా ప్రతి ఒక్కరికి భరోసా ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మెరకనపల్లి సుబ్బారావు, యర్రంశెట్టి శాంతారావు, సోమిశెట్టి వెంకటరమణ, మెరకనపల్లి శ్రీనివాసరావు, యర్రంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - గుడివాడ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గుడివాడ మండల మహాసభ సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక విద్యా సమస్యలు నెలకొన్నాయని ముఖ్యంగా విద్యార్థికి రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ రూ.6,484 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని వాటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీజీ విద్యార్థులకు జీవో నెంబర్ 77ను రద్దుచేసి ఫీజు రీయంబర్స్‌మెంట్ కల్పిస్తామని చెప్పి, నేటికీ దానిని రద్దు చేయకపోవడం దారుణమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలోనే అన్ని విద్యా సంస్థలు నడుపుతామని పదేపదే చెప్పి నేడు పిపిపి మోడల్ కింద విద్యాసంస్థలన్నీ ప్రైవేటుపరం చేయడం దారుణమన్నారు. అలాగే గుడివాడ నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలని ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ ఆస్టలకు నిధులు కేటాయించి ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు. అనంతరం నూతన ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల కమిటీ ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ గుడివాడ మండలం అధ్యక్షులు జగన్, ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల కార్యదర్శిగా నాగేంద్ర, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, సిద్ధార్థ, సుధీర్, సహాయ కార్యదర్శులుగా సాత్విక్, అరుణ్ కుమార్, విజయ్ కుమార్‌లు వీరితోపాటు మండల కమిటీ 15 మందితో ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం

నూతన కార్యవర్గ సభ్యులతో జిల్లా నాయకులు

నిరాశ్రయులకు అండగా మానవబంధు ఫౌండేషన్, రెస్‌క్రాస్ సొసైటీ : డిఆర్‌ఒ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై తిరుగుతున్న నిరాశ్రయు లకు సహాయం అందించేందుకు మానవ బంధు ఫౌండేషన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు న్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ హాలులో సోమవారం ఈ కార్యక్రమ ప్రచార గోడపత్రికను ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి బి. శంకర్నాద్ మాట్లాడుతూ అక్టోబర్ 23 నుండి నవంబర్ 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కృష్ణా జిల్లాలో సోమవారం మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో డ్రైవ్ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మానసిక అనారో గ్యంతో బాధపడుతూ ఆదరించే వారు లేని నిరాశ్రయులకు పునరావాసం కల్పించడం, తగిన వైద్య సేవలు, ఆహారం, వసతి వంటి సౌకర్యాలను అందిస్తున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలకు www.manobhandhu.org వెబ్‌సైట్ లేదా 92465 63738 నంబర్ సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ సాయి బాబు, కెఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి, ఆర్డీఓ స్వాతి, రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ హరికృష్ణ, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పోస్టరు ఆవిష్కరిస్తున్న దృశ్యం

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి పామర్రు : మండల పరిధి ఎలకుర్రు గ్రామంలోని పరసా దానియేలుకు రూ.42,292 సీఎంఆర్‌ఎఫ్ నగదు చెక్కును పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అందించారు.అదేవిధంగా పెదమద్దాలి గ్రామానికి చెందిన షేక్ మున్నికు రూ.25వేల నగదు చెక్కును, జువ్వనపూడి అమతమ్మకు రూ.37వేల 292 నగదు చెక్కును ఎమ్మెల్యే వారి గృహానికి వెళ్లి అందించారు.



చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్‌రాజా

బాలోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి : ఈనెల 29, 30 తేదీలలో స్థానిక అరవింద మోడల్ స్కూల్లో జరిగే మూడవ పిల్లల పండుగ బాలోత్సవ బ్రోచర్‌ను నిర్వాహకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాల ఉత్సవం కార్యక్రమం ఉపయోగ పడుతుందని అన్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, దుగ్గిరాల తుళ్లూరు మండలాల పరిధిలో ఉన్న పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులంతా ఈ ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం రాష్ట్ర బాధ్యులు పి.మురళీకృష్ణ, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరావు, అధ్యక్షులు వివి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్ శాంతి రెడ్డి, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, అమరావతి బాలోత్సవం బాధ్యులు ఐజాక్ న్యూటన్, ఉపాధ్యక్షులు జి.ఎస్.ఆర్.మోహన్ రావు, ఎం.విజయ మోహన్‌రావు, కార్యదర్శులు పి.రాజశేఖర్, చాగంటి అరవింద్, ఎస్.బాలకృష్ణ, గౌరవ సలహాదారులు వి.వెంకటేశ్వరరావు, వల్లభనేని వాణి, తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

భవన నిర్మాణ కార్మికుల హక్కులు కాపాడాలి

ప్రజాశక్తి-కంకిపాడు : కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పెనమలూరు మండల మూడో మహాసభ ఆదివారం విజ్ఞాన భారతి హైస్కూల్లో జరిగింది ఈ మహాసభ ఉద్దేశించి కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వి గోపాల్‌రావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు తెరిపించాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. అనేకసార్లు అర్జీలు ఇచ్చి కార్మికులకి సంక్షేమ నిధులు అందేటట్టు చూడాలని కోరినా ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. అలాగే బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిల్లి నరసింహారావు, అప్పారావు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు తెరిచే వరకూ అందరూ ఐక్యంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు పెనమలూరు మండల అధ్యక్షులు కే ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఇంకా ఈ సభలో సిఐటి యు కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం మాట్లాడారు. ఈ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీకి అధ్యక్షులుగా కే ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కే శాంతి రాజు, సహాయ కార్యదర్శిగా చంటి మొత్తం 21 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా షేక్ కాసిం ఎన్నికయ్యారు.

పరిశ్రమలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఎంబిఎ. డిపార్టుమెంటు ఆధ్వర్యంలో పరిశ్రమలలో చట్టాన్ని నిర్వచించడం, దాని అవసరం మీద అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ అతిథిగా హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ టి.రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ పరిశ్రమలలో పాటించవలసిన చట్టాలు, లేబర్ లాస్, ఇండస్ట్రియల్ రిలేషన్స్, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ మొదలగు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే.ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ పి.జె.ఎస్.కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, ఎం.బి.ఎ.విభాగాధిపతి డాక్టర్. ఎం.బి.సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి పథకం పరిశీలన

ప్రజాశక్తి-పామర్రు : దళితవాడలో సాగునీటి సమస్య తీర్చేందుకు మండల పరిషత్ నిధులు 15వ ఆర్థిక సంఘం నుంచి 4,60,000 రూపాయలను మంజూరు చేసి పథకాలను ప్రారంభించినట్లు పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పసుమర్రు గ్రామ శివారు వీరబత్తిన దళితువాడలో జరుగుతున్న మంచినీటి పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పసుమర్రు సర్పంచ్ నాగేంద్ర,ఎంపీటీసీ అశోక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ దాసరి అశోక్ కుమార్

'గీతాంజలి'కి 120 పతకాలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్, డెమోక్రటిక్ ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో రెడ్డిగూడెం గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు వివిధ భాగాల్లో 120 పతకాలు సాధించి డివిజన్ పరిధిలో రెండో స్థానంలో నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ కె.కోటిరెడ్డి తెలిపారు. విద్యార్థులను అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహన్‌రావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, పాఠశాల కరస్పాండెంట్ కె కోటిరెడ్డి తదితరులు అభినందించారు.

నేడు ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం మండలం చంద్రగూడెంలో ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్కు స్థలాన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీషా సోమవారం పరిశీలించారు. చంద్రగూడెంలో

ఇండస్ట్రియల్ పార్కును ఈ నెల 11న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రులు సత్య కుమార్ యాదవ్, టి.జి.భారతి, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) శంకస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సిపి బ్రౌన్ జయంతి

ప్రజాశక్తి-నందిగామ: స్థానిక గ్రంథాలయంలో సిపి బ్రౌన్ 227వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు.

గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు సిపి బ్రౌన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపి బ్రౌన్ తెలుగు-ఇంగ్లీష్ డిక్షనరీ మొట్టమొదటిగా రాశారని, బ్రౌన్ డిక్షనరీగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. **జగ్గయ్యపేట:** మండలంలోని గండ్రాయి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో సిపి బ్రౌన్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నేలవెల్లి రమేష్‌బాబు, ఉపాధ్యాయులు సుబ్బారావు, విజయలక్ష్మి, పద్మావతమ్మ, ముక్తేశ్వరరావు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-గంపలగూడెం: కట్టలేరు వంతెన వెంటనే నిర్మించాలని కోరుతూ తాసిల్దార్ వడ్డేశ్వరపు రాజకుమార్‌కు ప్రజా సంఘాల నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ముందుగా ధ్వంసమైన కట్టలేరు ప్రాంతం నుండి తహసిల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మోదుగు డేనియల్, మల్లవరపు కుటుంబరావు, రామిశెట్టి శ్రీరామ్మూర్తి, కోట దాసు, కోటేశ్వరరావు, మోదుగు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు

మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఆర్థిక పురోగతి, ఉపాధి అవకాశాలు, రాష్ట్రానికి ప్రాచుర్యం కల్పించడమే లక్ష్యంగా పర్యాటక పెట్టుబడులు సాధించి పర్యాటకాభివృద్ధి సాధించాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. సోమవారం గుణదలలో ఉన్న హయత్ హోటల్లో ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో టూరిజం స్టేక్ హోల్డర్లతో జరిగిన చర్చా వేదికలో మంత్రి పాల్గొన్నారు. నూతన పర్యాటక రంగ పాలసీతో అభివృద్ధికి అడుగులు పడ్డాయని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంతో పర్యాటకం పరుగులు పెడుతుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదాను కల్పించడంతో పాటు, సరికొత్త పర్యాటక పాలసీని తీసుకురావడం అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఫెడరేషన్‌గా ఏర్పాటు కావడం వల్ల హెల్త్, వెల్ నెస్, అడ్వెంచర్ టూరిజం తదితరాలన్నీ పర్యాటకులకు అందించగలుగుతామని వివరించారు. ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ టూరిజంకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి అందులో వివిధ విభాగాలకు కార్యవర్గ సభ్యులను నియమించి వారందరినీ సమావేశ పరచడం సంతోషించదగ్గ విషయమన్నారు. సరైన రీతిలో అభివృద్ధి చెందితే టూరిజం ద్వారా లక్షలాది మంది యువతకు

ఉద్యోగాలు కల్పించడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా కామన్ ప్లాట్ ఫామ్ తీసుకురావడంలో చొరవ చూపిన ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, ఏపీ హోటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.స్వామిలను మంత్రి అభినందించారు.

పంచాయతీ కార్యాలయంలోకి సచివాలయం మార్పు

ప్రజాశక్తి-వీరులపాడు

మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా గ్రామ సచివాలయాన్ని పంచాయతీ కార్యాలయానికి మార్చారు. రాజకీయ కారణాలతో సచివాలయ కార్యాలయాన్ని తరలించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొణతాలపల్లి గ్రామానికి చెందిన గుడిసె బ్రహ్మయ్య నాలుగు సెంట్ల స్థలాన్ని గ్రామ సచివాలయం నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.40 లక్షలతో సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేసి సౌకర్యాలు కల్పించింది. దీంతో ఇప్పటివరకు గ్రామంలోని ప్రజలు ఈ సచివాలయం ద్వారానే సేవలు పొందుతున్నారు. రెండు వారాల క్రితం సచివాలయంలో

తాళం వేసి ఉన్న సచివాలయం

ఉన్న ఫర్నిచర్, ఫైల్స్ ఇతర సామాగ్రి మొత్తం పాత పంచాయతీ కార్యాలయానికి తరలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సచివాలయం ఏర్పాటు చేస్తే కనీసం గ్రామ ప్రజలకు తెలియజేయకుండా కార్యాలయం మార్చడం ఏమిటని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ కారణాలతో సచివాలయాన్ని పంచాయతీ కార్యాలయంకు మార్చడం పట్ల ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఆసక్తి చూపటంలేదని తెలిసింది. దీనిపై ఎంపీడీవో రూపావతిని వివరణ కోరగా పంచాయతీ కార్యాలయం కూడా ప్రభుత్వ కార్యాలయమేనని, అందుకే మార్చారని తెలిపారు.

మొక్కుబడిగా 'హలో చైర్మన్'

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మున్సిపల్ చైర్మన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హలో చైర్మన్‌కు ఫోన్ చేసి సమస్యలు

చెప్పినా పరిష్కారానికి నోచుకోవడం లేదు. డ్రెయినేజీ నిర్మించాలని కోరితే నిధులు లేవంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వరద నీటిలోనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మున్సిపల్ అధికారులు నామమాత్రంగా స్పందించారు. ఉమాకాలనీ ఫేజ్-3లో క్వారీ గుంతలలో మురుగు నీరు పేరుకుపోయిందని మున్సిపల్ చైర్మన్, అధికారులకు స్థానిక ప్రజలు పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ప్రజలే సొంత ఖర్చులతో మోటార్ల ద్వారా నీరు తోడించారు. 16వ వార్డ్‌లో మురుగు నీరు ఇళ్ల నుండి రోడ్డు మీద, ఖాళీ స్థలాలలో వస్తుందని, ప్రజలు నడవటానికి సైతం ఇబ్బందులు పడుతున్నారని హలో చైర్మన్‌కు డయల్ చేసి చెప్పినా మొక్కుబడిగా స్పందించారే తప్ప శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోలేదు. పలు వార్డుల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి, డ్రెయినేజీలు లేవు ఇంకా పలు సమస్యలపై హలో చైర్మన్‌కు ఫోన్ చేసినా మొక్కుబడిగా స్పందిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

అర్హులకు పెన్షన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: టిడిపి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు మంజూరు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ సర్కిల్ వన్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యబాబు, పెన్షన్‌దారుల సంఘం నాయకులు కే సూరిబాబు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు పెన్షన్ దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు సిహెచ్ దుర్గారావు, పెన్షన్‌దారుల సంఘం నాయకులు వీర్రాజు, పి నగేష్, ఎస్‌కే బాజీ, ఐద్వా నాయకులు శ్రీ వరలక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు మహోత్సవంపై సమీక్ష

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా 429వ ఉరుసు మహోత్సవాలు డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని), మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్థాన పీఠాధిపతులు సూఫీ అల్తాఫ్ బాబాతో మాట్లాడి సౌకర్యాలు, కావాల్సిన ఏర్పాట్లకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షుబ్లీ పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

ప్రజాశక్తి-తిరువూరు

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం నేరమని, అటువంటి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. తిరువూరు పట్టణంలో సీఐ గిరిబాబు, ఎస్ఐ సత్యనారాయణతో కలిసి సోమవారం ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మితిమీరిన వేగం, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాల నడుపుట, రికార్డులు లేకుండా, హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానాలు విధించారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి

పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి విజయవాడ రూరల్ తాడేపల్లికి చెందిన పీత శివరామకృష్ణ, టోనీ మానస దంపతులు రూ.10 వేలు విరాళం అందజేశారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ నాగేశ్వరావు, ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ అమ్మవారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చట్టాలపై అవగాహన ఉండాలి : జడ్జి

ప్రజాశక్తి-నందిగామ: విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవ దినోత్సవ

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి రియాజ్

సందర్భంగా నందిగామ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నందిగామ నెహ్రూ నగర్ గిరిజన గురుకుల లేడీస్ హాస్టల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. రియాజ్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలందరూ వినియోగించుకొని అభివృద్ధికి నాంది పలకాలన్నారు. అల్ప ఆదాయం కలిగిన వారికి సత్వరం న్యాయం జరగాలంటే మండల లీగల్ సర్వీస్ కమిటీలు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. అల్ప సంఖ్యాక వర్గాలు న్యాయం కోసం ఈ కమిటీలను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐ.సుజాత, న్యాయవాదులు కొమ్మినేని మౌళేశ్వరరావు, షేక్ దాదా హుస్సేన్, షేక్ సైదా, ఎక్కిరాల హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.